## చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు జూన్ 3, ప్రభాతవార్త



రాష్ట్ర సీమాంధ్ర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణాలయ యాదవసేవ సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రతి నెలలో ఐదు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాలు ఎదురుగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ప్రతి శనివారం పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రవిశంకర్ యాదవ్ మూర బోయిన శ్రీనివాస యాదవ్ నల్లం రవిశంకర్ సీతం పల్లి రమణ వెంకట సుబ్బయ్య జయచంద్ర శివ తదితరులు పాల్గొన్నారు.

## రూ.26కోట్లు రుణం మంజూరు

తంబళ్లపల్లె, జూన్ 3, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉమారు రూ.26 కోట్లు రుణాలుగా మంజూరు చేసి వారి ఆర్థిక పరిపుష్టికి కృషి చేసినట్లు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శ్రావణ్ కుమార్ విలేకరులకు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తమిళనాడు, మధురై జోన్‌కు బదిలీ వచ్చిందని ఇన్ని రోజులు తనకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో 160 మబహిళా సంఘాలకు రూ.20 కోట్లు, వ్యవసాయ రుణాలకు సంబంధించి 500 మందికి సుమారు రూ.5కోట్లు, అదే విధంగా పాడియావులు, గొర్రెలు, వ్యక్తిగత రుణాలు రూ.30 లక్షలు, పది మందికి ముద్ర రుణాలు రూ.10లక్షలు, ఒక పౌల్ట్రీ ఫాం కోసం రూ.10లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు.

## తన వ్యక్తిత్వంపై బురదజల్లే ప్రయత్నం టిడిపికి తగదు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు జూన్ 3, ప్రభాతవార్త



తనపై వ్యక్తిగత దూషణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేయడం స్థానిక టిడిపి నాయకులకు తగదని, యువగళం పాదయాత్ర లో లోకేష్ ప్రభుత్వ అధికారులపై రౌడీలా వ్యవహరించిన తీరు సిగ్గు చేటని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ ఛాంబర్ లో స్థానిక టిడిపి నాయకుల వ్యాఖ్యలకు ఘాటుగా సమాధానం ఇస్తూ యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రవర్తించిన తీరుపై ఆయన విరుచుక పడ్డారు. లోకేష్ పాదయాత్రగా వెళ్తున్న క్రమంలో రిలయన్స్ పెట్రోల్ బంక్ దగ్గర వైసీపీ కి సంబంధంలేని ఒక ఆకతాయి లోకేష్ మీదకు గుడ్డు విసిరితే సహనం కోల్పోయిన లోకేష్ పోలీసుల సమక్షంలోనే అకతాయిపై దాడి చేయించడం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిర్దర్శనమన్నారు. డి.ఎస్.పి నాగరాజు మాటలను లోకేష్ పెడచెవిన పెట్టడమే కాకుండా పోలీసు అధికారిపై దురుసుగా వ్యవహరించడాన్ని ఆయన తప్పు పట్టారు. సొంత వార్డు గెలిపించుకోలేని లింగారెడ్డి తన గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాను అబద్దాల ఎమ్మెల్యేని అయితే ప్రవీణ్ సత్య హరిశ్చంద్రుడు కవల పిల్లలని ఎద్దేవా చేశారు. ఒక పిల్లి కూడా లోకేష్ కు భయపడదని కడప బిడ్డ ఎలా భయపడతారని ప్రశ్నించారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా మహిళల ఖాతాలలో 1600 కోట్లు బదిలీ చేసామని తెలిపారు. 54 వేల డ్వాక్రా అక్కచెల్లెళ్లకు 160 కోట్లు రుణం తీర్చమన్నారు 1000 కోట్లతో నియో జకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు పట్టణంలో కాలువలు రోడ్లు అభివృద్ధి 91 కోట్లతో చేపట్టామన్నారు. బలహీనమైన ఇంచార్జీ నేతృ త్వంలో వైసీపీని ఓడిస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. వీటన్నింటిపై ప్రజలు తెలుసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పాలగిరి మేరీకి నివాళి

కడప వైద్యవిభాగం, జూన్ 3, ప్రభాతవార్త:



హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ తల్లి అయిన పాలగిరి మేరీ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సిటీ ప్రెసిడెంట్ విష్ణు ప్రీతంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ లు ఆమె మృతి బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సాను భూతి తెలిపారు. అనంతరం ఆమె పార్థివ దేహానికి ఘన నివాళి అర్పించారు. వీరి వెంట స్టూడెంట్స్ విభాగం జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబు, లేబర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్యలు నివాళి అర్పించారు. అనంతరం హ్యూమన్ రైట్స్ శివతో వారు మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.

## రక్తదాన కరపత్రాలు పంపిణీ

కడప వైద్యవిభాగం, జూన్ 3, ప్రభాతవార్త:



కడప నగరానికి చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సీనియర్ సభ్యులు అబ్దుల్ రాయల్ కరీ ముల్లా శనివారం ఉదయం కొత్త బస్టాండు రక్తదాన కరపత్రాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం రోజున ప్రతి ఒక్క యువత ఆరోగ్య వంతుడు, విద్యావంతుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ ఇన్‌ఛార్జి శివ, సుధాకర్, చిప్పగిరి మీనాక్షి, తోటగిరి నిర్మల, నాసిర్ అఖిల్, డా.జి. వరకుమార్, జయశేఖర్ పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలి

– కడప నియోజకవర్గం ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, జూన్ 3, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర పేరుతో కడప అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా డివిజన్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో తెదేపా జిల్లా కార్యాలయంలో కడప తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమీర్‌బాబు మాట్లాడుతూ సీఎం సొంత జిల్లాలో నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసి జగన్ ప్రభు త్వాన్ని మట్టిలో కలపాలని లోకేష్ పాదయాత్ర కడప చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా తెదేపా శ్రేణులు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్య కార్యదర్శులు బి.హరిప్రసాద్, ఎస్.గోవర్ధన్ రెడ్డి, తెదేపా నగర అధ్యక్షుడు శివ కొండారెడ్డి, రైతు నాయకుడు జి.లక్ష్మిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, ఆమూరి బాలదాసు, నక్కల శివరాం, జలతోటి జయకుమార్, మేకల వెంకటేష్ యాదవ్, బుర్రి రెడ్డయ్య యాదవ్, నానపరెడ్డి రవిశంకర్‌రెడ్డి, జిలానీ బాషా, నాసర్ అలీ, జనార్ధన్‌రెడ్డి, కొండ సుబ్బయ్య, కత్తి రవీంద్ర, యాటగిరి రాంప్రసాద్, సుబ్బా రెడ్డి, బర్కతుల్లా, జమీల్, రామాంజనేయులు, నాగేశ్వర రావు, వరదా పార్వతి, కిరణ్, జాకీర్, రాఘవ, కొమ్మలపాటి సురేష్, ఎంపీ సురేష్, బండి జయశంకర్, రెహమాన్, ఇమ్రాన్, షేక్ అబిద్, జియావుద్దీన్, మాసాపేట శివ, ఆదిల్, విశ్వనాథ్, అనిల్, మాసా కోదండరాం, కోయిలకుంట శ్రీనివాసులు, భరత్ కుమార్, పుట్టబోయిన శ్రీనివాసులు, రమేష్‌బాబు నాయకులు పాల్గొన్నారు.

## మునిరాజా ప్రకాశ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

రామసముద్రం జూన్ 3, ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రామసముద్రం. మండలం పెద్దకురపల్లి పంచాయతీ తిరుమల రెడ్లపల్లి గ్రామం నందు ఈ నెల 9వ తేదీ నుంచి గొప్ప టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్న మెంట్ ప్రారంభ మవుతుం దని గ్రామంలోని యువత తెలిపారు. మా గ్రామంలో మాతోపాటు కలిసి పెరిగిన గతంలో అనారోగ్యంతో మరణించి మా మధ్య లేక పోవడం మాత్రమే మా దురదృష్టమని ప్రకాష్ ముని రాజా వీరి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ వీరిద్దరూ క్రికెట్ క్రీడాను ఎంతగానో ఆస్వాదించేవారని తెలిపారు. కావున క్రీడాకారులు, క్రీడా అభిమానులు,ఈ టోర్నమెంట్ విజయ వంతం చేయాలని తెలిపారు.మరిన్ని వివరాలకు మా ఫోన్ నెంబర్ ని సంప్ర దించాలని తెలిపారు. 9398194785. కార్యక్రమంలో అలీషా,అఫ్రోజ్ భాష, సుధాకర్, అశోక్, ప్రతాప్, రాము, ప్రశాంత్,రమేష్, హరీష్, లక్ష్మణ్, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీల పట్ల టిడిపి నాయకులకు వివక్ష ఎందుకు?

ప్రొద్దుటూరు రూరల్, జూన్ 3, ప్రభాతవార్త



ఎస్సీల పట్ల టిడిపి నాయకులకు వివక్ష ఎందుకని దళిత నాయకులు భాస్కర్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీలుగా పుట్టడం అవమానమని, ఎస్సీ లుగా ఎవరైనా పుడతారా అని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని, అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యే సుధాకర్ బాబుపై ఎమ్మెల్యే అశోక్ బాబు దాడి చేశారని, చింతమనేని ప్రభాకర్ ఎస్సీలను దుర్భాషలాడారని, కర్నూలులో యువగళం పాదయాత్రలో లోకేష్ బాబు ఎస్సీలను అగౌరవ పరిచేలా మాట్లాడారని, టిడిపి సోషల్ మీడియాలో కూడా దళితులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ప్రొద్దుటూరులో యువగళం పాదయాత్ర లో 1వ తేదీన లోకేష్ అమ్మవారి శాల, దర్గా, జామియా మసీదు లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారని, కానీ మైదుకూరు రోడ్డులో ఆయన పాదయాత్ర వెళ్లే దారిలో చర్చిలు వున్నాయని, కానీ లోకేష్ అక్కడికి వెళ్లి ప్రార్థనలు చేయలేదని పేర్కొన్నారు. దళితుల ఓట్లకే గానీ దళితులకు టిడిపి నాయకులు ప్రాధాన్యత ఇవ్వరా, కనీసం గుర్తించరా అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో దళితులు ఓట్లతో టిడిపికి బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

## మోడల్ స్కూలుకు ఐదు స్కాలర్‌షిప్‌లు

– ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్

తంబళ్లపల్లె, జూన్ 3, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని మోడల్ స్కూళ్లకు చెందిన ఐదు మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరానికి గాను నేషనల్ మెయిన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ స్కీం ఎగ్జామినేషన్ ద్వారా విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు ఎంపిక కావడం పాఠశాలకే గర్వకారణమన్నారు. ఈ విషయమై విద్యార్థులతో పాటు అధ్యాపక బృందాన్ని పాఠశాల సిబ్బందిని ప్రిన్సిపల్ ప్రశంసలతో ముంచెత్తారు. ఎంఈవో త్యాగరాజు, పాఠశాల కమిటీ ఛైర్మన్ సలీం, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, సర్పంచ్‌లు నీలూఫర్, శ్రీనివాసులు, ఎంపీటీసీలు సరోజమ్మ, కరీం, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## లింగ నిర్ధారణ జరిగితే స్కానింగ్ సెంటర్లు సీజ్ చేస్తాం

డాక్టర్ శాంతికళ

ప్రొద్దుటూరుఅర్బన్ జూన్ 3, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి నందు శనివారం గర్భ ధారణ పూర్వ గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ నిర్ధారణ నిషేధ) చట్టం పైన "సబ్ డిస్ట్రిక్ లెవెల్ అడ్వైసరి కమిటీ "మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో కమిటీ చైర్మన్ మరియు ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శాంతికళ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ వారు పిసిపియన్డిటి చట్టం ఖచ్చితంగా అమలు చేయాలనీ, ఎవ్వరైనా లింగ నిర్ధారణ చెపితే ఆ స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేస్తామని, అలాగే స్కానింగ్ సెంటర్ కు వచ్చిన గర్భవతులను వారి వివరాలను ఫారం యఫ్ ఆన్లైన్ నందు చెయ్యాలని, రికార్డ్స్ సక్రమంగా వుంచుకోవాలని, ప్రభుత్వ గుర్తింపు లేకుండా స్కానింగ్ సెంటర్ నిర్వహించ రాదని ఆలా ఎవరైనా చేస్తే స్కాన్ మిషన్ సీజ్ చేసి డాక్టర్ సర్టిఫికెట్స్ రద్దు చేస్తామని తెలిపారు.సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీవాణి, రేడియాలాజిస్ట్ డాక్టర్ నాగరాజు, వైద్యాధికారులు డాక్టర్ ఇళయారాణి, డాక్టర్ సునీల్, డాక్టర్ మార్టిన్, డాక్టర్ దినేష్, డా షాహీన, డాక్టర్ కీర్తి, డాక్టర్ హాజీర,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ జయమ్మ, సిఓలుసుబ్బారెడ్డి, వెంకటసుబ్బమ్మ, శ్రీదేవి,నాగజ్యోతి పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరిని దర్శించుకున్న జనసేన నాయకులు అతికారు దినేష్

రాజంపేట జూన్ 3, ప్రభాతవార్త



రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో వెలిసిన శ్రీ అంకాల పరమేశ్వరి దేవిఅమ్మవారిని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు అతి కారి దినేష్ అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ సంప్ర దాయాలతో ఆలయ అర్చకులు బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు అనంతరం శాలువతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు అమ్మవారి దశరాలకు వచ్చిన భక్తులకు దాదాపు 2,000 మందికి రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు అతి కారి దినేష్ అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ సామాజిక సేవలో ఎప్పుడు ముందుండామని అన్నా రు కార్యక్రమంలో పోలిశెట్టి శీను, హరికృష్ణ, ఎం నాగరాజు, హేమంత్, ము త్యాల వెంకటసుబ్బయ్య నారాయణ, శివ నారాయణ, ఆకుల వెంకట సుబ్బ య్య, చలపతి, చెంగల రాయుడు, ప్రసాద్, వీరయ్య, మోహన్, పాల్గొన్నారు

## స్మశాన ప్రహరీగోడకు నిధులు మంజూరు

పుల్లంపేట, జూన్ 3 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలోని స్మశాన ప్రహరీగోడకు నిధులు మంజూరైనట్లు మండల పరిషత్ అధ్యక్షులు ముద్దా వెంకటసుబ్బారెడ్డి శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి 5 లక్షల రూపాయలు మంజూరైందని, దానిని పుల్లంపేటలోని స్మశానంలోని పడమరవైపున ప్రహరీగోడ నిర్మాణానికి వెచ్చిస్తామన్నారు. ఉత్తరం వైపున కూడా మండల పరిషత్ నుంచి నిధులను మంజూరు చేసి ప్రారంభిస్తామన్నారు. శ్మశాన స్థలం ఆక్రమణ లకు గురవుతుండడంతో ప్రహరీమంజూరు చేసినట్లు తెలిపారు. ఆయనతో వెంట సింగిల్‌విండో అధ్య క్షుడు రంగారెడ్డి, టి.కమ్మపల్లె సర్పంచ్ చెంగయ్య ఉన్నారు.

## ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా మందుంటా

సర్పంచ్ యనమల సుధాకర్

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 03ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ పట్టణంలోని తంబాబావి వీధిలో గ్రామ పంచాయతీ మంచినీటి సరఫరా మోటారు చెడిపోయింది, ప్రజల కోరిక మేరకు పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుదాకర్ స్పం దించి శనివారం ఎర్రటి ఎండను కూడా లెక్కచేయకుండా యుద్ధప్రాతిపదికన కరెంట్ మోటర్లను రిపేరు చేయించారు. యనమల సుధాకర్ సొంత నిధులతో మోటరు రిపేరు చేయించి సకాలంలో తంబాబావి వీధి ప్రజలకు మంచినీళ్లు అందించారు.ఈ సందర్భంగా యనమల సుధాకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా ముందుంటానన్నారు.

## మిల్లెట్స్‌తో కూడిన ఆహారంగా తీసుకోండి

కడప వైద్యవిభాగం, జూన్ 3, ప్రభాతవార్త:




యువత మిల్లెట్స్‌తో కూడిన ఆహార విధానం అలవాటు చేసుకోవాలని తద్వారా యువత మంచి జీవన విధానం అలవరచుకోవాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ పిలుపు నిచ్చారు. భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్రం ఆద్వర్యంలో మిషన్ లైఫ్ మేరీ లైఫ్‌లో భాగమైన లైఫ్ స్టైల్ ఫర్ ఎన్వి రాన్‌మెంట్ అనే అంశంలో భాగంగా ప్రమోషన్ ఆఫ్ మిల్లెట్స్ అనే కార్యక్రమం స్థానిక నీహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ మాట్లాడుతూ చిరు ధాన్యాలతో కూడిన ఆహారపు అలవాట్లు యువత అలవాటు చేసుకొని ఆరో గ్యంగా ఉండడంతో పాటు రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు. చిరుధాన్యాల ఎక్స్‌పర్ట్ కల్లూరి రగు రామిరెడ్డి మరో అతిథిగా పాల్గొన్న ఆయన పీపీటీల ద్వారా కొర్రలు, ఊదాలు, అవిసెలు, రాగులు, సజ్జలు, జొన్నలు వాటి ద్వారా కలిగే లాభాలను తెలియజేశారు. నీహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ ప్రాచీన భారతీయులు వలె మనం కూడా ఆహార విషయంలో పద్ధతులను పాటించాలని ఆయన అన్నారు. కార్య క్రమంలో చిరుధాన్యాల ప్రదర్శన వాటిని ఉపయోగించి చేసిన పిండి పదార్థాలు, మిల్లెట్స్‌తో కూడిన తిను బండారాలు ప్రదర్శన యువతను ఆకట్టు కుంది. కార్యక్రమం నెహ్రూ యువకేంద్రం జాతీయ సేవా కార్యకర్తలు మల్లికా ర్జున, బాలాజీ, రంజిత్, కార్తీక్, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనజీవన్ మిషన్‌పై అధికారుల తనిఖీ

పెండ్లిమర్రి, జూన్ 3, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నదాసరిపల్లెలో శనివారం జనజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఢిల్లీ నుంచి వచ్చిన సెంట్రల్ అధికారులు ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న కుళాయిలకు మంచి నీరు వస్తోందా, ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేశారా లేదా, కాలువలు, పారిశుద్ధ్యం ఉపాధి హామీ పను లపై సమీక్షించి పనులు ఏ మేరకు జరుగుతున్నాయని వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జలజీవన్ మిషన్ సభ్యులు రానా ఆర్‌కే సింగ్, నవనీత్ కుమార్, ఎస్ఈ ఆర్‌డబ్ల్యూఎస్ ఎంపీ వీరన్న, ల్యాబ్ టీంసభ్యులు, డీడబ్ల్యూ ఎంఏ, ఏవో, ఐసీడీసీఎల్‌డీ, మేనేజర్లు, సచివాలయ సిబ్బంది, వీడబ్ల్యూ ఎస్‌సీ సభ్యులతో పాటు సర్పంచ్ గంగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీఓ రామాంజనేయులరెడ్డి పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో దుర్మరణం చెందిన వారికి ఆర్‌సీపీ సంతాపం

కడప వైద్యవిభాగం, జూన్ 3, ప్రభాతవార్త:



ఒడిసాలో శుక్రవారం జరిగిన ఘోర రైలు ప్రమాదం పట్ల ఆర్‌సీపీ విచారం వ్యక్తం చేస్తూ మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సాను భూతి ప్రకటిస్తూ ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్‌సీపీ రాష్ట్ర కార్యా లయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన ఈ ఘటనలో ఇప్పటి వరకు 261 మంది మరణించారని మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. మూడు రైళ్లు ఢీకొని తీవ్ర ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు. గత 9ఏళ్లలో మోదీ హయాంలో రైల్వేలో పర్మనెంట్ ఉద్యోగాలు తగ్గిపోతూ వచ్చాయని నేడు ఉన్నత ఉద్యోగాలు కూడా కాంట్రాక్టు పరం చేయడం దీంతో లోకో పైలెట్లపై పని భారం పడుతోందని 18, 20 గంటలు వారితో పని చేయడం వల్లే ఇలాంటి ఘోర రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు కనీసం రూ.15లక్షలు నష్ట పరిహారం అందించాలని పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటేష్, రాజు, నాగరాజు, అజయ్ పాల్గొన్నారు.

## నేడు ఆయుర్వేదం, యునానీ వైద్య పరీక్షలు

ప్రొద్దుటూరు జూన్ 3, ప్రభాతవార్త



నేడు కర్నాటక రాష్ట్రానికి చెందిన ఆయుర్వేద, యునాని వైద్య నిపుణులు హాకీం అమనుల్లా ఖాన్ విచ్చేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆర్నాల్డ్ జిమ్ నిర్వాహకులు న్యామతుల్లా తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రానికి చెందిన ఆయుర్వేద, యునాని వైద్య నిపుణులు హాకీం అమనుల్లా ఖాన్ మొదటిసారిగా ప్రొద్దుటూరు పట్టణానికి విచ్చేసి బిపి, షుగర్, థైరాయిడ్, క్యాన్సర్, కీళ్ల నొప్పులు వంటి వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసర మైన వారికి మందులు అందజేస్తారని వివరించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వున్న బిజిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో వుంటారని తెలిపారు. పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అన్వర్ బాష, ముక్తియార్, శివ, సమీర్ పాల్గొన్నారు.

## మరమ్మతు పనులు సకాలంలో పూర్తి చేయాలి


దువ్వూరు, జూన్ 3, ప్రభాతవార్త:



దువ్వూరు మండలం పుల్లారెడ్డి పేట గ్రామంలో ఉన్న ఎస్సీ హాస్టల్ భవన మరమ్మతు పనులు సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీని వాసులురెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఎస్సీ హాస్టల్ భవనాలకు జరుగుతున్న మరమ్మతు పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమశాఖ తరుపున నిర్వహిస్తున్న హాస్టల్ మరమ్మతు పనులకు నాడు-నేడు కింద రూ.26 లక్షలు నిధులు కేటాయించారన్నారు. ఈ నిధులతో పాత భవనాన్ని తొలగించి నూతనంగా నిర్మించాలని విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ పనులను పాఠశాల తెరిచేలోగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఈఈ రామచంద్రారెడ్డి, ఏఈ సుబ్రమణ్యంలు పాల్గొన్నారు.

## కూలి కోసం వచ్చి కాటికి చేరాడు..

బి.కొత్తకోట, జూన్ 3, ప్రభాతవార్త:



సత్యసాయి జిల్లా కదిరికి చెందిన శ్రీనివాసులు (35) జీవనోపాధి బేల్దారి పని కోసం తన భార్య బిడ్డలతో గత కొంత కాలం క్రితం బి.కొత్తకోటకు చేరుకొని ఇక్కడ బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో బి.కొత్తకోట మండల కేంద్రం బీరంగి రోడ్డులో ఓ ఫంక్షన్ హాలు పక్కన ఓ భవనానికి బేల్దారు పని చేస్తుండేవాడు. శనివారం మధ్యాహ్నం శ్రీనివాసులు పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు కనుగొని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ వైద్యులు చికిత్సలు నిర్వహించి పరిస్థితి విషమించడంతో వెంటనే మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. హుటాహుటిన శ్రీనివాసులను 108 వాహనంలో మెరుగైన చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీనివాసులు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శ్రీనివాసులు మద్యం వ్యసనపరుడు. ఇతనికి ఇద్దరు భార్యలు, ముగ్గురు సంతా నం కూడా ఉన్నారు.

## సైకిల్ తొక్కడంతో ఆరోగ్యం


దువ్వూరు, జూన్ 3, ప్రభాతవార్త:



సైకిల్ తొక్కడం వల్ల మంచి ఆరోగ్యం వస్తుందని దువ్వూరు పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.షమీరా, సురేష్ అన్నారు. శనివారం ప్రపంచ బై సైకిల్ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ ఆవరణలో వైద్యసిబ్బంది సైకిల్ తొక్కారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ పర్యావరణం కలుషితం కాకుండా చూసుకోవచ్చని గుండె జబ్బులు, షుగర్, క్యాన్సర్ వ్యాధులు రాకుండా తగ్గించవచ్చని మానసిక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి పెరుగుతుందదన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కడం మంచిదన్నారు. కార్యక్రమంలో చింతకుంట వైద్యాధికారి డా.విక సిత, వైద్యసిబ్బంది శివరామయ్య, మురళీధర్‌మూర్తి పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్ బాధ్యతలు స్వీకరణ

దువ్వూరు, జూన్ 3, ప్రభాతవార్త:



దువ్వూరులోని తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఎస్.షఫీ జమ్మలమడుగు ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మైదుకూరు ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న అలీఖాన్‌ను నియమించారు. దీంతో షఫీ శనివారం రిలీవ్ కాగా అలీఖాన్ డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందజేస్తామన్నారు.

## 'ఎదమీటిన రాగాలు' పుస్తకావిష్కరణ

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 3, ప్రభాతవార్త:



కళాభారతి నాటక సంస్థ చదువుల సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో శనివారం కాశీవరపు వెంకట సుబ్బయ్య రచించిన 'ఎదమీటిన రాగాలు' పుస్తకాన్ని ప్రొద్దుటూరు గాంధీ రోడ్డులోని రోటరీ క్లబ్ సభాభవనంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభాధ్యక్షుడు నరాల రామారెడ్డి మాట్లాడుతూ మనిషి మనసులోని సంఘర్షణలను, వేదనను, భావుకతను, ఆలోచనలను వ్యక్తీకరించే సాధనం కవి త్వమని, సామాన్యుడైనా, పండితుడైనా తన అంతరంగాన్ని ఆవిష్కరించ దానికి కవిత్వాన్ని ఆశ్రయించవలసిందేనని, కాశీవరపు వెంకట సుబ్బయ్య సమాజహిత కాంక్షతో రచనలు చేసి అభ్యుదయ కవి అని అభిప్రాయపడ్డారు. ఏపీ అధికార భాషా సంఘం సభ్యులు తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ సాహిత్యం సమాజాన్ని సంస్కరిస్తుందని విస్తృత పఠనం ద్వారా మనసు వికాసం చెందుతుందని అభిప్రాయపడ్డారు. మూల మల్లికార్జునరెడ్డి పుస్తకాన్ని సమీక్షిస్తూ సమీక్షిస్తూ వెంకట సుబ్బయ్య రాయలసీమలోని కరవు గాయాన్ని, పెన్నాది ఔన్న త్యాన్ని రికార్డు చేసిన కవి తన నాన్న జీవిత భాగస్వామి, కుమారుడు, కరవు బహు దూరపు బాటసారులైన వలసవాదులు, ఆకలిని తీర్చుకోవడానికి చేసే సాహస విన్యాసాలు, వలస బతుకుల వెతల గాథలు, సేద్యం, నేడు మనిషి ఎదుర్కొం టున్న అనేక సమస్యలు, దోపిడీ మొదలగు అనేక అంశాలు కవితా వస్తువులుగా ఈయన కవిత్వం ఆవిష్కరించిందన్నారు. పద్యకవి ఏసీ దస్తగిరి మాట్లాడుతూ కాశీ వరపు వెంకట సుబ్బయ్య భూమి మీద నివసిస్తున్న మనుషులు వ్యక్తిత్వాన్ని తత్వాన్ని వడగట్టిన కవి అన్నారు. కవితా రచయిత తవ్వా ఓబుల్‌రెడ్డి మాట్లా డుతూ ఈయన మనిషి ఆలోచనలను ఉన్నత శిఖరాల వైపు నడిపించే ఉత్తమ జీవితాన్ని రచించారని కొనియాడారు. చదువుల సాహిత్య కళా వేదిక అధ్యక్షులు డి.కె.చదువుల బాబు మాట్లాడుతూ నేడు సమాజంలో సరైన గుర్తింపునకు నోచుకోని కొన్ని సామాజిక వర్గాల గురించి తెలిపారు. మనుషుల తత్వాన్ని ఆయన కవిత్వం ఆవిష్కరించిందని అభిప్రాయపడ్డారు. సభ అనంతరం కాశీ వరపు వెంకటసుబ్బయ్య దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో కళా భారతి నాటక సంస్థ సభ్యులు కొత్తపల్లి శ్రీను, కొమ్మిశెట్టి మోహన్, ముహమ్మద్, ఎన్.ఎస్.ఖలందర్, కవులు, రచయితలు, సాహిత్య అభిమానులు, కాశీవరపు వెంకట సుబ్బయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఫ్యాషన్‌షో విజేతలకు బహుమతుల ప్రదానం

పులివెందుల రూరల్, జూన్ 3, ప్రభాతవార్త :



పులివెందుల శిల్పారామంలో శుక్రవారం నిర్వహించిన ఫ్యాషన్ షోలో 2023 ఆడిషన్స్‌లో 20మంది యువతి, యువ కులు ఫైనల్ ఫ్యాషన్‌షోకు ఎంపిక చేశారు. శనివారం నిర్వహిం చిన ఫైనల్ ఫ్యాషన్ షోలో జగదీష్, మోక్షిత్, మోస విజేతలుగా నిలిచారు.

## మైదుకూరులో పసుపు కేంద్రం ప్రారంభం

మైదుకూరు జూన్ 3, ప్రభాతవార్త



మైదుకూరులో పసుపు కొను గోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం జెసి మాట్లాడుతూ కడప జిల్లాలో మొత్తం 6 పసుపు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. క్వింటాలుకు రూ''6850లు చొప్పున మద్దతు ధర కల్పించిందని ప్రతి రైతు నుండి 30 క్వింటాళ్ల వరకు పసుపును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం తిరుపాల్ రెడ్డి మాట్లా డుతూ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు మైదుకూరులో ప్రభుత్వం పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్య క్రమంలో డి.ఎం. నరసింహారెడ్డి, ఎమ్మార్వో అనురాధ పాల్గొన్నారు.

## టిడిపి నేత జనార్ధన్‌రెడ్డిపై దాడి

కమలాపురం, జూన్ 3, ప్రభాతవార్త:



కమలాపురం మండల పరిధిలోని జంగంపల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ నేత జనార్ధన్‌రెడ్డిపై అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు కంట్లో కారం చల్లి దాడి చేయడం అమానుషమని అత్యంత దారుణమని ఇందుకు బాధ్యతలైన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి సాయినాథ్‌శర్మ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం జనార్ధన్‌రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా సాయినాథ్‌శర్మ తన అనుచరులతో స్థానిక మూడు రోడ్ల కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సాయినాథ్‌శర్మ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం జనార్ధన్‌రెడ్డిపై జరిగిన దాడి నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలే దన్నారు. జనార్ధన్ రెడ్డి తనకు ప్రాణహాని ఉందని రెండు నెలలకు పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. పోలీసులకు సహకరిస్తా మని జరిగిన సంఘటనపై తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న సాయినాథ్‌శర్మతో పోలీసులు మాట్లాడి నిరసన కార్యక్రమాన్ని విరమింపజేశారు. గాయపడ్డ జనార్ధన్‌రెడ్డిని హుటాహుటిన చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## గృహ నిర్మాణం పనుల్లో వేగం పెంచండి : ఎంపిడిఒ

ఓబులవారిపల్లె, జూన్ 3, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న 22 పంచాయతీల్లో జగనన్న వసతి గృహాల పనులను వేగవంతం చేయించి అర్హులైన లబ్ధిదారులకు డ్వాక్రా రునాలను ఇప్పించి నిర్మాణాలను చేపట్టాలని ఎండీవో విజయారావు సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏటీఎం, ఏపీఎం ఆర్ముగం ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెలుగు అధికారులు గోవిందమ్మ, దాము పలువురు హౌసింగ్ అధికారుల సమక్షంలో జగనన్న కాలనీలలో పనులను వేగవంతం చేయించా లన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసైన్‌మెంట్ భూమి ఇతరులకు కేటాయిస్తారని వైసిపి నేత ఆత్మహత్యాయత్నం

రాజంపేట అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త

మండలంలోని మిట్టమీదపల్లెకు చెందిన మర్రిపూటి చిన్నరెడ్డయ్యనాయుడు (54) అనే రైతు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా తమ అనుభవంలో ఉన్న భూమిని ఇతరులకు కేటాయిస్తారనే ఆందోళనతో శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బైపాస్‌రోడ్డులో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కార్యాలయానికి కొద్ది దూరంలో ఓ పెట్రోల్ బంకు వద్ద రెడ్డయ్యనాయుడు పురుగుల మందు సేవించాడు. ఈ సంఘటన చూసినవారు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు ముందు భూమి విషయంపై కుటుంబ సభ్యులతో, సన్నిహితులతో మదనపడినట్లు తెలిసింది. పార్టీలో ఉన్నా ప్రయోజనం లేదని తమ ఆధీనంలో ఉన్న భూమిని రాజకీయం కోసం మరొకరికి ఇచ్చేందుకు పూనుకోవడంతో తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు రెడ్డయ్య సమీప బంధువులు తెలిపారు. ఈ సంఘటన మిట్టమీదపల్లె వైకాపా వర్గాల్లో చర్చనీయాంశమైంది. అధికారపక్షంలో వర్గపోరు, రాజకీయ పెత్తనం ఈ సంఘటనను స్పష్టం చేసింది.

## ఒడిశా రైలు ప్రమాద ఘటనపై కంట్రోల్ రూం ఏర్పాటు

### బాధితుల కుటుంబాలు సేవలు వినియోగించుకోండి

### తహాశిల్దారు మురళీకృష్ణ



చిట్వేలి, జూన్ 3 ప్రభాతవార్త

ఒడిశాలోని బాలసూర్ జిల్లా బహనాగ రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం ఘోర రైలు ప్రమాద బాధితుల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు చిట్వేలి తహాశిల్దారు పూల మురళీకృష్ణ తెలిపారు. శనివారం ఆయన చిట్వేలి తహాశిల్దారు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ కార్యాలయంలోనే కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూం ఫోన్ నంబర్లు 9440880280, సీనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, 98488450 78 ఎఎస్ఐ కంట్రోల్ రూం బాధ్యులుగా ఉంటారన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని కలెక్టరేట్‌లోను, మదనపల్లె, రాజంపేట ఆర్‌డిఓ కార్యాలయాల్లోను, జిల్లాలోని అన్ని మండలాల తహాశిల్దారుల కార్యాలయాల్లోను కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారన్నారు. శనివారం ఉదయమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను అలర్ట్ చేసి అధికారులను అప్రమత్తం చేశారన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆధ్వర్యంలో అరుణ్‌కుమార్, ఆనంద్, నవీన్ అనే ముగ్గురు ఐఎఎస్ అధికారులు ఈ రైలు ప్రమాద ఘటనపై బాధితులకు సేవలు అందించడానికి నియమితులయ్యారన్నారు. చిట్వేలి మండల ప్రజలు ఎవరికి ఏ సమాచారం తెలిసిన ప్రమాద బాధితుల్లో ఎవరైనా బంధువులు ఉన్నా తహాశిల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూము నంబర్లకు తెలియజేయాలని మురళీకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేషంరాజు, సీనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



నందలూరు, జూన్ 3 ప్రభాతవార్త

క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఎపి టిడ్కో విశ్రాంత సిఎఇ యల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. శనివారం అరవపల్లెలోని జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో కుమ్మరపల్లె యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలస్థాయి హార్డ్ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల ద్వారా సమాజంలో ఎటువంటి సంక్షోభాలనైనా ధైర్యంగా ఎదుర్కొంటారన్నారు. క్రీడాకారులు ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని అలవరుచుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో క్రీడామైదానం అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్, తెలుగుదేశంపార్టీ బిసి సెల్ స్టేట్ సెక్రటరి సమ్మెట శివప్రసాద్, మాజీ ఎంపిటిసి మాడపూరి శ్రీరాములు, తోట శివశంకర్, ఆర్గనైజర్‌లు రంజిత్, దీపు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి



రైల్వేకోడూరు జూన్ 3 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట, ఓబనపల్లె గ్రామ పరిధిలోని సచివాలయ సిబ్బందికి పలురకాల సూచనలు అందజేసినట్లు ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. శనివారం ఎంపిపి కార్యాలయంలో శెట్టిగుంట, ఓబనపల్లె గ్రామ సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డిల సలహా మేరకు 2 పంచాయతీల వివరాలను సేకరించి విధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిసిందని, అయితే ముఖ్యంగా ఎప్పటికైనా సచివాలయ సిబ్బంది విధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎవరైనా అక్రమంగా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, రాజారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, సర్పంచ్ నాయిని హరి క్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, బిసి నాయకులు బత్తల సుబ్రమణ్యం, బుల్లెట్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



రాజంపేట తహాశిల్దారు కార్యాలయం ఎదుట రిలే దీక్షల్లో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలు

రాజంపేట అర్బన్, జూన్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. స్థానిక తహాశిల్దారు కార్యాలయం ఎదుట ఉద్యోగ సంఘాల నేతలు శనివారం రిలే నిరాహార దీక్షలు చేయడం నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా ఒకటో తేదీనే జీత బకాయిలు చెల్లించేలా చట్టం చేయాలని నినాదాలు చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 11వ పిఆర్‌సి అమలులో ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో చేసుకున్న ఒప్పందాల ప్రకారం బకాయిలను, డిఎ అరియర్స్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## టపాకాయల దుకాణం తనిఖీ చేసిన డిఎస్‌పి చైతన్య



పుల్లంపేట, జూన్ 3 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలోని బైపాస్‌లో ఉన్న రక్షిత టపాకాయల దుకాణాన్ని రాజంపేట డిఎస్‌పి చైతన్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో షాపుకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం రహదారుల భవనాలశాఖ అధికారులు, విద్యుత్తు అధికారులు షాపుకు ఎలా అనుమతి మంజూరు చేశారని యజమానిని ప్రశ్నించినట్లు సమాచారం. షాపు మీద హైటెన్షన్ విద్యుత్తు వైరు ఉన్నదని, నేషనల్ హైవే పక్కనే ఉండడం ఈ షాపు ఉండడం వల్ల ఆయన ఈ ప్రశ్నను సందించినట్లు సమాచారం. విద్యుత్తు వైర్లతో ఎప్పటికైనా ప్రమాదం ఉంటుందని ఆయన అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. గతంలో కూడా ఈ షాపుపైన స్థానిక తహాశిల్దారుకు స్థానికులు ఇదే విషయాలపై ఫిర్యాదు చేయడం ఆయన వెంటనే షాపును తనిఖీ చేసి త్వరలో షాపును వేరే ప్రాంతానికి మార్చాలని కూడా ఆదేశించడం జరిగింది. ఈ షాపుకు వెనుకవైపు పాఠశాల ఆటస్థలం ఉండడం, అక్కడ చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఆటలు ఆడుకుంటూ ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడేమైనా ప్రమాదం జరిగితే ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి షాపును మార్చాలని తహాశిల్దారు ఆరు నెలల క్రితమే హెచ్చరించడం జరిగింది. ఈ తనిఖీ కార్యక్రమంలో రాజంపేట రూరల్ సిఐ పుల్లయ్య, పుల్లంపేట ఎస్ఐ రఘురాం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని సత్కరించిన స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ఏపి) డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి.



ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డిని సత్కరిస్తున్న స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ఏపి) డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి.

బద్వేలు అర్బన్, జూన్ 03 ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి సహకారంతో స్టేట స్పోర్ట్స్ అథారిటీ (ఎస ఏపి) డైరెక్టర కొండు చంద్రశేఖర్ రెడ్డిని నియామకానికి కృషి చేయడం పట్ల శనివారం పోరుమామిళ్ళలోని ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి స్వగృహంలో స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ఏపి) డైరెక్టర్ కొండు చంద్రశేఖర్ రెడ్డి, కరెంట్ నరసారెడ్డితో కలిసి ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ఏపి) డైరెక్టర్ కొండు చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏపి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల తాను అంకితభావంతో పనిచేస్తూ జిల్లాలో స్పోర్ట్స్ డెవలప్ మెంట్‌కు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బోడపాడు రామసుబ్బారెడ్డితో

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి



పోరుమామిళ్ళ రూరల్, జూన్ 03ప్రభాతవార్త:

కాటసాని వెంకటరెడ్డి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్సీ డి.సి. గోవింద్‌రెడ్డి కొనియాడారు. శనివారం తోకలపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించేందుకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరి రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపిపి రాజశేఖర్, చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం 150 కుటుంబాలకి కాటసాని వెంకటరెడ్డి ఉచితంగా వాటర్ క్యాన్లను ఎమ్మెల్సీ గోవిందరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ముందుగా ఎమ్మెల్సీ డిసి. గోవిందరెడ్డిని ముఖ్య అతిథులని వెంకటరెడ్డి తలపాగ శాలువ, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సీనియర్ అడ్వకేట్ త్రివిక్రమ్ సింగ్



బద్వేలు అర్బన్, జూన్ 03 ప్రభాతవార్త :

శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 11 నుండి 16వ తారీఖు వరకు ఆలయ నిర్వాహకులు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు మనోహరాచార్యులు బృంధం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుటకు శనివారం దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు కమిటీ సమావేశానికి సీనియర్ అడ్వకేట్ త్రివిక్రమ్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు వీరేశాచార్యులు మంత్రోచ్చరణల మధ్య స్వామివారి సన్నిధిలో వివిధ ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించి, శాలువాతో వారిని సత్కరించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు అడ్వకేట్ త్రివిక్రమ్ సింగ్ చేతుల మీదుగా విరాళం అందజేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ త్రివిక్రమ్ సింగ్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ నెల 11 నుండి 16వ తారీఖు వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులందరూ సమిష్టి కృషితో కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. జరగబోవు శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకట రమణ, కమిటీ సభ్యులు నిమ్మకాయల శివారెడ్డి, గొడిసిపాటి అంకయ్య, ప్రభాకర్, తాతనబోయిన వెంకట సుబ్బయ్య, సూరు సుబ్బారావు, పీరయ్య, సిద్దయ్య, చీదెళ్ళ వెంకట రమణయ్య, కంచర్ల గంగిరెడ్డి, ఆలయ మేనేజర్ వెంకట రమణతో పాటు పలువురు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధరలపై పసుపు కొనుగోలు



పోరుమామిళ్ళ రూరల్, జూన్ 03ప్రభాతవార్త:

పోరుమామిళ్ళలో పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సుధ, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డిలు ప్రారంభించారు. ఎమ్మెల్యే సుధ, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిళ్ళలో పసుపు కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సలహాదారుడు ప్రసాద్‌రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మెన్ దండు గోపి, మార్కెట్ యార్డు ఛైర్మెన్ పుత్ర లక్ష్మీదేవి, డి.ఎం. నరసింహారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, సర్పంచ్‌లు కల్లూరి రమణారెడ్డి, చిత్త రవిప్రకాష్‌రెడ్డి, బాషా, ముత్యాల ప్రసాద్, వెంకట్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలాసోర్ రైలు ఘటనపై మండిపల్లి తీవ్ర దిగ్భ్రాంతి



రాయచోటి, జూన్ 03ప్రభాతవార్త:

బాలాసోర్ ఘోర రైలు ప్రమాద దుర్ఘటనపై రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక మండిపల్లి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రైలు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ తీవ్ర సంతాపాన్ని, సానుభూతిని తెలియచేస్తోందని ఇలాంటి ఘోరమైన దుర్ఘటనలో ఇప్పటివరకు దాదాపు 300 మంది మృత్యువాత పడటం, వెయ్యి మందికి పైగా క్షతగాత్రులు ఉండటం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైలు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు రక్తం అవసరం పడటంతో పెద్ద ఎత్తున రక్తదాతలు తరలివచ్చి సహాయ సహకారాలు అందించి, రక్తదానం చేసిన స్థానిక ఒరిస్సా యువతను అభినందిస్తున్నామని తెలిపారు. రైతుల ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ రైతు ప్రమాద దుర్ఘటనలో మృత్యువాత పడి క్షతగాత్రులైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రయాణికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నోటీసులు జారీ..



ఒబులవారిపల్లె, జూన్ 3, ప్రభాతవార్త:

ఒబులవారిపల్లె మండలంలోని మంగంపేట డేంజర్ జోన్ పరిధిలో ఉన్న కాపుపల్లి, హరిజనవాడ, అరుంధతివాడ గ్రామాలకు సంబంధించిన ఇళ్లకు, సం బంధించిన స్ట్రక్చర్లకు పరిహారం ఇచ్చేందుకు ముందస్తుగా ఇంటి యజమానులకు నోటీసులు రెవెన్యూ అధికారులు జారీ చేశారు. ఇళ్లకు సంబంధించిన పరిహారం పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా గ్రామస్థులకు పరిహారం అందితే ఎంతో మంచిదని అలాగే దుమ్ము, ధూళి కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా త్వరితగతిన అధికారుల ఆదేశాల మేరకు ఇంటి నిర్మాణాలకు పరిహారం అందిస్తే ఎంతో సంతోషకరమని పలువురు గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి వీఆర్ఓ ప్రమీల, ఏపీఎండీసీ అధికారులు బెనర్జీ, గ్రామస్తులు రమణారెడ్డి, భరత్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మోహన్‌రెడ్డి, విష్ణురెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు



గోపవరం,జూన్ 3 ప్రభాతవార్త;

మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి జేష్ట మాసం మూడవ శనివారం సందర్భంగా ఉదయం నుంచి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు.సమీప గ్రామాలనుంచి అధిక శాతం భక్తులు పాల్గొన్నారు.చీడ పీడ పిశాశాల భారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురైన ఎంతో మంది అభాగ్యులకు శ్రీ స్వామి దర్శనంతో వారి జీవితంలోకి నూతన వెలుగు రేఖలు వ్యాప్తి చెందుతున్నాయి.అనంతరం కన్నుల పండుగగా స్వామి అలంకరణలను తిలకించారు.హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అంద చేసారు. ఆలయ పూజారి శ్రీ పెంచలయ్య ఆద్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.వీడియో కాల్ ద్వారా సుదూర ప్రాంతంలోని అనేక మంది భక్తులు స్వామిని దర్శించుకొన్నారు.రాజుపాల్లెంకు చెందిన గుండ్లపల్లె నరసరాజు వెంకటసుబ్బమ్మ వీరి కుటుంబీకులు ఆలయం వద్ద అన్నదానానికి అవసరమైన ఆర్ధిక సహాయాన్ని అందచేసారు.దీర్ఘకాలిక వ్యాదులతో భాదపడే వారు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనంతో ఉపశమనం కలుగుతుందని భక్తుల నమ్మకం.కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలి

### - ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు



బద్వేలు అర్బన్, జూన్ 03 ప్రభాతవార్త :

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు రావాలని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ముచ్చర్ల సత్యనారాయణ, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు దేవతి వెంకట సుబ్బారావు, సతీమణి దేవతి లలిత, ఆర్యవైశ్య మహిళా మండలి జిల్లా కోశాధికారి వారి కుటుంబ సభ్యుల సహకారంతో సుమారు 300 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. ముందుగా దేవతి వెంకట సుబ్బారావు, లలితను శాలువాతో సత్కరించారు. అనంతరం వారి చేతుల మీదుగా మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ మాట్లాడుతూ రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు అధికంగా పెరుగుతున్నాయని, ప్రజలు వివిధ పనుల నిమిత్తం అనేక గ్రామాల నుండి పట్టణానికి వచ్చే వారు లీటరు 5 రూపాయలు పెట్టి చల్లని నీరు త్రాగాలన్నా, లీటరు 50 రూపాయలు పెట్టి మజ్జిగ త్రాగాలన్నా స్తోమత లేనివారు ఎంతో మంది ఉన్నారని, అయితే అటువంటి వారి దాహార్తి తీర్చుట కొరకు మంచినీటి చలివేంద్రాలు, మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని దాతల సమకారంతో చేపట్టడం సంతోషకరం అన్నారు. మరి కొందరు ముందుకొచ్చి ఈ వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చుట కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉరిమి నాగేంద్ర, కనమర్లపూటి నాగేంద్ర, చింతకుంట సుదర్శన్, చెక్కా అనీల్, సుబ్రమణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌పై ఆర్బీకే సిబ్బందికి శిక్షణ



బద్వేలు రూరల్, జూన్ 03 ప్రభాతవార్త :

డివిజన్ పరిధిలోని అన్ని మండలాల రైతు భరోసా కేంద్ర సహాయకులకు మరియు మండల వ్యవసాయ అధికారులకు స్థానిక ఏడిఏ కార్యాలయంలో శిక్షణ మరియు సమీక్ష సమావేశం వ్యవసాయ అధికారి నిర్వహించడం జరిగింది. ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, డ్రిప్ స్ప్రింకర్లు, పియం కిసాన్, ఇ-కేవైసి, పొలంబడి, గ్రామ విత్తన పథకం మొదలైన అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రగతిని వ్యవసాయ అధికారులు సమీక్షించారు. పంట కోత ప్రయోగాలు, బీడు భూముల సాగు ఆవశ్యకత గురించి తెలియజేసి ఖరీఫ్ ఇ-క్రాప్ బుకింగ్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. పియం కిసాన్ ఇ-కేవైసి 100 శాతం పూర్తి చేసి అర్హులైన ప్రతి రైతులకు మొత్తం అందించే విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. అనంతరం పురుగు మందుల దుకాణాలపై జిల్లా వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. రైతు భరోసా మ్యాగజైన్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ఆర్బీకే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండెం సుబ్బరాజును పరామర్శించిన టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, జూన్ 03ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సాయి నగర్‌లో నివాసం ఉన్న మండెం సుబ్బరాజ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకొని ఆయన ఇంటి వద్దకు చేరుకొని ఆయనకు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించి త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శివయ్యనాయుడు, శ్రీనాథ్, రియాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

### ప్రాణాలను కాపాడుకోండి - ట్రాఫిక్ ఎస్ఐ ఎండి రఫీ





రాయచోటి, జూన్ 03ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని విలువైన ప్రాణాలు కాపాడుకోఎలని ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ఎండి రఫీ కోరారు. శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో ఆది డెంటల్ కేర్ డాక్టర్ టి. ఆదినారాయణరెడ్డి బిఎంఆర్ రెస్టారెంట్ యజమాని బి. నాగిరెడ్డిల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమ నిబనంధనల ఫ్లెక్సీలను ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ వారిని అభినందించారు. వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ ఖచ్చితంగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ సూచించారు. సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి వ్యవస్థాపకులు హరినాథ్‌రెడ్డి, అధ్యక్షుడు షేక్ మహమ్మద్‌లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలుదాతల నుంచి సేకరించి మరెన్నో చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్‌కుమార్ నాయక్, ఏఎస్ఐ జోసెఫ్, పోలీసు సిబ్బంది, ఈశ్వర్‌రెడ్డి, ఇరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీ వేరుశెనగ విత్తనాలు పంపిణీ



వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వేంపల్లె, జూన్ 3, ప్రభాతవార్త :

వేంపల్లెలోని 5వ రైతు భరోసా కేంద్రంలో శనివారం వేంపల్లె మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచి ఆర్.శ్రీను, మార్కెట్ కమిటి మెంబరు రామక్రిష్ణారెడ్డి, మండల వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రైతులకు వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ 40శాతం రాయితీతో విత్తనాల పంపిణీ ఉంటుందన్నారు. క్వింటాలు రూ.9300 కాగా 40శాతం సబ్సిడీ రూ. 3720 పోను రైతు వాటా క్వింటాలుకు రూ.5580 చెల్లించాలన్నారు. రాయితీపై 30కేజీల బస్తా రూ.1674 చెల్లించాల్సి ఉంటుందన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గరిష్టంగా ప్రతి రైతుకు మూడు ప్యాకెట్లు వస్తాయన్నారు. కావల్సిన రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రం వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులు శంకరయ్య, గంగాధర్, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కల్యాణం



పులివెందుల, జూన్ 3, ప్రభాతవార్త :

సింహాద్రిపురం మండలంలోని పునరావాస కుమ్మరాంపల్లె కాలనీలోని శివాలయంలో శనివారం వేదపండితులచే శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం వేద పండితులు ఉమామహేశ్వరశర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల విగ్రహ ప్రాణప్రతిష్ఠ, యంత్ర ప్రతిష్ఠ, వివిధ పూజాది కార్యక్రమాలను ఆలయ ధర్మకర్తలు సుబ్బిరెడ్డి, హిమకుంట్ల శివానందరెడ్డి, కుటుంబ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవ వేడుకలు భక్తులను కనువిందు చేశాయి. ఈ సందర్భంగా హాజరైన భక్తజనానికి ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పాలొన్నారు.

## ఒడిశా రైతు ప్రమాదం జరగడం చాలా బాధాకరం

### - జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి, జూన్ 03ప్రభాతవార్త:

ఒడిశా రాష్ట్రంలో బాలాసుర్ జిల్లాకు సమీపంలో జరిగిన హౌరా-చెన్నై కోరమండల్ ఎక్స్ ప్రెస్ (12841) బెంగళూర్-హౌరా ఎక్స్ ప్రెస్ (12864) రైతు ప్రమాద దుర్ఘటన జరగకుండా చాలా బాధాకరమని,ఈ ఘటనపై జిల్లాకు సంబంధించిన ఏదేని సమాచారం అందజేయడానికి అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. శనివారం అన్నమయ్య జిల్లాలో కేంద్రం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ విసి హాల్‌లో ఒడిశాలో రైతు ప్రమాదం ఘటనపై జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కలిసి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒడిశాల్లో రైలు ప్రమాదం జరగడం చాలా బాధాకరమని, ఈ రైలు ప్రమాదంలో చాలా మందికి గాయాలు అయ్యాయని, చాలా మంది మృతి చెందడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా నుంచి ఎవరైనా ఈ ప్రమా దంలో ఉంటే తక్షణమే కుటుంబ సభ్యులు సంప్రదించాలన్నారు. అలాగే వాళ్లకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చార న్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 08561-293006 నెంబర్‌కు కాల్ చేసిన అధికార యంత్రాంగం సహాయంగా ఉంటారన్నారు. ఒడిశాలో అక్కడ అధికారులతో మాట్లాడి అన్ని సహాయక చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే మన రాష్ట్ర ఐఎఎస్ అధికారులు అక్కడకు చేరుకొని సహాయక చర్యలు చేపడుతున్నారన్నారు.

## పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన పోటీలు



వేంపల్లె, జూన్ 3, ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా వేంపల్లెలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు పర్యావరణంలో కలిగే మార్పులు, పర్యావరణం వలన కలిగే లాభాలు, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత గురించి గ్రామీణులకు అవగాహన కల్పించేందుకు విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కళాశల ప్రిన్సిపల్ యోగాంజనేయులు మాట్లాడుతూ నాలుగుజట్లు పాల్గొని విజేతలను నిర్ణయించడం జరిగిందన్నారు. పోస్టర్లను కూడా ఏర్పరచి అందులో వారి మనోభావాలను వ్యక్తీకరించారన్నారు. ఈ పోస్టర్లను అధ్యాపక బృందం పరిశీలించి బహుమతులు నిర్ణయించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, కామర్స్, అధ్యాపకులు శ్రీనివాసులు, రాజారెడ్డి, ప్రసాద్, ఫిజికల్ డైరెక్టరు, విద్యార్థులు పాల్గొన్నారు.